RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

బుధవారం, ఫిబ్రవరి 26 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 138






- లైఫ్ సైన్సెస్ రంగంలో గణనీయమైన ప్రగతి
- బయో ఏషియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

## ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా

# తెలంగాణ

హైదరాబాద్,ఫిబ్రవరి25: ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశిం చటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా-2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు

వివరాలు 2లో



- ఎట్టకేలకు అంబర్‌పేట ఫ్లైఓవర్ పూర్తి
- ఫ్లైఓవర్‌ను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి..
- నేటి నుంచి రాకపోకలు

## పండుగ రోజే ఫ్లైఓవర్

# అందుబాటులోకి...

/హైదరాబాద్,ఫిబ్రవరి25: హైదరాబాద్‌వాసులకు మహా శివరాత్రి కానుక అందించనున్నట్టు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నగరంలో కొన్నేళ్లుగా నిర్మాణ దశలో ఉన్న అంబర్‌పేట ఫ్లైఓవర్ ఎట్టకేలకు పూర్తయిన నేపథ్యంలో.. బుధవారం నుంచి అందుబాటులోకి రానున్నట్టు కిషన్ రెడ్డి ప్రకటి ంచారు. అంబర్ పేట ఫ్లైఓవర్‌పై రేపటి నుంచి రాకపోకలు ప్రారంభించనున్నట్టు తెలిపారు. మంగళవారం ఉదయం అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను కిషన్ రెడ్డి పరిశీలించారు. గోల్నాక నుంచి అంబర్‌పేట ఇరానీ హోటల్ వరకు ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను పరిశీలించిన అనంతరం మీడి యాతో మాట్లాడారు. చాదర్‌ఘట్ నుంచి వరంగల్ వెళ్లే జాతీయ రహదారికి.. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రోడ్డు విస్తరణ చేశారని.. కానీ అంబర్‌పేట ఛే నెంబర్ వద్ద రెండు వైపులా శ్మశాన వాటిక ఉండటం వల్ల రోడ్డు విస్తరణ కుదరలేదని తెలిపారు. తాను అంబర్ పేట శాసనసభ్యుడిగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. శ్మశాన వాటిక ఉన్నందున ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరానని చెప్పుకొచ్చారు. ఈ మార్గంలో విపరీతమైన రద్దీ ఉంటుందని.. స్థానిక ప్రజలు కూడా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారని తెలిపారు. ఈ జాతీయ రహదారి గుండా వెళ్లే వరంగల్, ఖమ్మం ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అడగ్గా.. ఆయన వెంటనే ఒప్పుకొని మంజూరు

వివరాలు 2లో

## బీఆర్ఎస్ లేకుండా చేయాలని

# బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు

- ఎన్ని కుట్రలు చేసినా జనం గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే
- హామీల పేరుతో గద్దెనెక్కి.. మాటమార్చిన రేవంత్
- కాంగ్రెస్ అంటేనే కరువు : మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి25: రాష్ట్రంలో బీఆర్ఎస్ లేకుండా బీజేపీ, కాంగ్రెస్‌లు కలిసి కుట్రలు పన్నుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కానీ వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో నిలిచేది బీఆర్ఎస్సే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పిటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు రూ. లక్షతో పాటు తులం




బంగారం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. రూ. 15 వేలు రైతు భరోసా, రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తా అని మాయమాటలు చెప్పారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుందని.. రోజుకు

వివరాలు 2లో



## 27న పట్టభద్ర, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు

- పోటాపోటీ నేతల రాకతో ముగిసిన ప్రచారం
- ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ం/నిజామాబాద్,ఫిబ్రవరి25: కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టబద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ప్రచారం ముగిసింది. ఈనెల 27 న టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. గత 15 రోజులుగా ప్రచారాన్ని హోరెత్తించారు అభ్యర్థులు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ

వివరాలు 2లో

## ఎన్నో ఏళ్ల కల...

# నెరవేరబోతున్న వేళ..

- మార్చి 1 నుంచే కొత్త రేషన్‌కార్డులు
- లక్ష కార్డులు పంపిణీ చేయనున్న అధికారులు



హైదరాబాద్,ఫిబ్రవరి25: ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభు త్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్ కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ

వివరాలు 2లో



## మత రాజకీయాలు తప్ప బీజేపీకి ఏమీ చేతకాదు

- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలమాట ఏమైంది..?
- చెప్పుకోవటానికి ఒక్కటైనా ఉందా..?
- మతం పేరు లేకుండా బండి ఒక్కమాట మాట్లాడలేదు : సీతక్క

/హైదరాబాద్,ఫిబ్రవరి25: మత రాజకీయాలు తప్ప బీజేపీకీ ఏమీ చేతకాదని మంత్రి సీతక్క అన్నారు. బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో

వివరాలు 2లో

## గల్లంతైన వారి రక్షణకు చర్యలు

- ప్రమాదవశాత్తు ఘటనలపై విమర్శలు తగవు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

/నల్లగొండ,ఫిబ్రవరి25:ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్‌లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా స్పష్టత లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్‌లోకి వెళ్లి ము ందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో తిరిగి వచ్చా యి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభు త్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపా రు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తు



న్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తు న్నాయి.. ఇండియన్ ఆర్మీ,

వివరాలు 2లో

# ఫిరాయింపు ఎంఎల్ఏల కేసు

- మార్చి 4కు వాయిదా వేసిన సుప్రీంకోర్టు



/హైదరాబాద్,ఫిబ్రవరి25: పార్టీ ఫిరా యించిన ఎంఎల్ఎల వ్యవహారంపై సుప్రీంకోర్టు మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన తమ పది మంది ఎంఎల్ఎలను అనర్హులుగా ప్రకటించాలంటూ బిఆర్ఎస్ పార్టీ వేర్వేరుగా రెండు పిటిషన్లు దాఖలు చేసిన సంగతి విదితమే. ఈ పిటిష న్లపై విచారణ సందర్భంగా రీజనబుల్ టైం అంటే ఎంతో కచ్చితంగా చెప్పాలంటూ తెలంగాణ స్పీకర్‌ను కోరింది. ఫిరాయింపు ఎంఎల్ఎలపై చర్యల కోసం రీజనబుల్ టైం కోసం స్పీకర్ ఎదురు చేస్తున్నారని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి మరోసారి సుప్రీంకోర్టుకు వెల్లడించారు. అయితే సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదించింది. ఈ నేపథ్యంలో ఆ రీజనబుల్ టైం ఎంతో చెప్పాలంటూ కోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నిస్తూ విచారణ వాయిదా వేసింది. మార్చి 4వ తేదీన బిఆర్ఎస్ పిటిషన్లపై జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం మరోసారి విచారించనుంది. ఎంఎల్ఏలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు సహా 10

వివరాలు 2లో

మెదక్ టుడే MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
బుధవారం, ఫిబ్రవరి 26 2025

## గల్లంతైన వారి రక్షణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు.ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొ?న్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్ళను కూడా ఆహ్వానిస్తున్నాం.. మేము ఇంత చేస్తుంటే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.. ప్రాజెక్ట్ పూర్తి ఐతే నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.. ఫ్లోరైడ్ బాధ తొలుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 10 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ పనులు నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. మరోవైపు.. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడటానికి సర్వ శక్తులా కృషి చేస్తున్నాం.. ప్రమాదం జరిగిన స్థలంలో నీరు లీక్ అవుతోంది.. నీటి ఉధృతి కూడా పెరిగిందని రెస్క్యూ టీమ్స్ చెప్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

## మత రాజకీయాలు తప్ప

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు. 'సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18% జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్తాన్‌తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు. పాకిస్తాన్‌తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి" అంటూ సవాల్ విసిరారు. ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలు పెట్టలేనీ అసమర్థ కేంద్ర ప్రభుత్వం అంటూ విమర్శిం చారు. బండి సంజయ్‌కు చెప్పుకోవడానికి ఏం లేదని.. మాట్లాడడానికి రెండు మాటలు రావన్నారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలనుకుంటే.. భారత సరిహద్దుల్లో ఉన్న సైనికుల మాదిరిగా యుద్ధంలో పాల్గొనాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆకలి చావులు అంతర్గత సమస్యలతో దివాలా తీసిన పాకిస్తాన్‌తో పోల్చి.. దేశాన్ని అవమానపర్చవద్దన్నారు. పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నారని.. దేశ గౌరవాన్ని తగ్గిస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ పెద్దలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. "భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన భారతీయులంతా నా సోదరులే అన్న మీరు భారత రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన మీరు.. అధికారం కోసం విద్వేష ప్రసంగాల అవసరమా. మీరు చేసింది శూన్యం. పట్టభద్రులారా ఆలోచించండి విద్యా వేత్త నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి. సంవత్సరకాలంలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నరేందర్ రెడ్డిని గెలిపించి పనిచేసే ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయండి. భావోద్వేగాలతో రాజకీయాలు చేసే బండి సంజయ్‌కు, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పండి" అంటూ పిలుపునిచ్చారు.

## ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్షరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని సీ పోర్టుకు అనుసంధానించేందుకు ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్‌లో ఆమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు అన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలోనూ తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలోనూ రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం.

## పండుగ రోజే ఫ్లైఓవర్

(మొదటి పేజీ తరువాయి)

ఫ్లైఓవర్ కింద రెండు వైపులా స్మశాన వాటికలు ఉండటం వల్ల.. రోడ్డు విస్తరణ ఇబ్బందిగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూసేకరణ పూర్తి చేయాలని కోరారు. అంబర్‌పేట ప్రజలు అన్ని విధాలుగా సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి మిగతా ఐదు చోట్ల భూసేకరణ చేసి రోడ్డు విస్తరణకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా స్థలం నేషనల్ హైవే అథారిటీకి అప్పగించలేదని గుర్తుచేశారు. దాన్ని త్వరగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కిషన్ రెడ్డి కోరారు. జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అధికారులతో ఇటీవల తాను ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్టు కిషన్ రెడ్డి తెలిపారు. ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు వేయడంతో పాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని అధికారులను సూచించినట్టు తెలిపారు. అయితే.. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారని వెల్లడించారు. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్‌ను పైనుంచి పంపిస్తూ.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని అధికా రులకు సూచించినట్టు వివరించారు. కాబట్టి మిగిలిపోయిన చోట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటీకి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి ట్రాఫిక్ వదిలి.. కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఈ ఫ్లైఓవర్కు సంబంధించి తాను గతంలో కేసీఆర్‌కు, ఇప్పుడు రేవంత్ రెడ్డికి అనేక ఉత్తరాలు రాసినట్టు తెలిపారు. భూసేకరణను వేగవంతం చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశానన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిపోయిన ఆరు చోట్ల భూసేకరణను చేపట్టాలని కోరారు. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేసినట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు శివరాత్రితో కొంత ఉపశమనం కలుగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు.

## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..

(మొదటి పేజీ తరువాయి)

చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్ జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

## ఫిరాయింపు ఎంఎల్ఎల కేసు

(మొదటి పేజీ తరువాయి)

మంది విషయంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయడం లేదంటూ బిఆర్ఎస్ ఎంఎల్ఏ పాడి కౌశిక్‌రెడ్డి పిటిషన్ వేశారు. అలాగే, ఎంఎల్ఎలపై అనర్హత విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు అమలు చేయడం లేదంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరో పిటిషన్ వేశారు. ఈ రెండు పిటిషన్లను కలిపి ద్విసభ్య ధర్మాసనం విచారిస్తోంది. ఆ పది మంది ఎంఎల్ఎలపై అనర్హత వేటు వేసేలా తెలంగాణ స్పీకర్‌ను ఆదేశించాలని బిఆర్ఎస్ సుప్రీంకోర్టును అభ్యర్థిస్తోంది. ఈ క్రమంలో గత వాదనల్లో తెలంగాణ స్పీకర్ తీరుపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి విదితమే.తగిన సమయం, సరైన సమయం అంటూ స్పీకర్ చెబుతూ కాలయాపన చేయడంపైనా అభ్యంతరం వ్యక్తం చేసింది. మహారాష్ట్ర తరహాలో ఎంఎల్ఎల పదవీకాలం ముగిసేదాకా ఆగుతారా? అంటూ ఆగ్రహాన్ని కనబర్చింది. ఈ పిటిషన్లపై పూర్తి వాదనలు విన్నాకే 'ఆ సరైన సమయం'పై తామే ఓ నిర్ణయం తీసుకుంటామని, అవసరమైతే స్పీకర్‌కు సూచనలు చేయడానికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలిస్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడనుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నిబంధనల ప్రకారం పార్టీ మారిన ఎంఎల్ఎలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారని గత విచారణలో అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి కోర్టుకు వెల్లడించారు. అయితే సుప్రీంకోర్టు జోక్యం తర్వాతే స్పీకర్ కార్యాలయం నుంచి నోటీసులు జారీ అయ్యాయని బిఆర్ఎస్ అంటోంది. కాగా, పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎలపై స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే తామే కలుగజేసుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానిస్తూ విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.

## రైతు పొలంలో నోట్ల కట్టాలు..?

**నల్లగొండ,ఫిబ్రవరి25:** రోజుమాదిరిగానే పొలంలోకి వెళ్లిన రైతు ఒక్కసారిగా అక్కడ నోట్ల కట్టలు ప్రత్యక్షమ వ్వటంతో ఒక్కసారి షాక్‌కు గురయ్యాడు. ఇన్నీ రోజులు పడ్డ కష్టాలు ఈ డబ్బులతో తీరిపోతాయని ఆశపడ్డాడు.. కానీ చివరకు అవి అసలు నోట్లు కాదు.. నకిలీ నోట్లని తేలడంలో ఆ రైతు ఆశలు కాస్త ఆవిరయ్యాయి. ఈ ఘటన నల్గొండ జిల్లా దామరచర్ల మండలం పొత్తలపాలెం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఓ రైతు మంగళవారం ఉదయం తన పంట పొలానికి బయల్దేరాడు. నార్కట్‌పల్లి-అద్దంకి రోడ్డు వెంట తన దాయాది పొలంలోసుమారు 40 వరకు రూ.500 నోట్ల కట్టలు పేర్చి ఉన్న సంచిని గుర్తించాడు. అందులో ఉన్న డబ్బును మరో రైతుతో కలిసి పరిశీలించి చూడగా.. అవి నకిలీ నోట్లను తేలింది. విషయం పోలీసుల వరకూ వెళ్లడంతో మిర్యాలగూడ గ్రామీణ సీఐ ఘటనా స్థలానికి చేరుకున్నాడు. పొలంలోని రూ. 500 నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫేక్ కరెన్సీపై 'చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' అని ముద్రించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అవన్నీ ఫేక్ కరెన్సీ అని పోలీసులు వెల్లడించారు. అసలు ఈ నోట్లు అక్కడికి ఎలా వచ్చాయనే కోణంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. విచారణ తర్వాత వాటిని అక్కడ ఎవరు పడేశారు? ఎందుకు వినియోగిస్తున్నారనే విషయాలు తెలుతాయని పోలీసులు తెలిపారు.

## కోంతలపల్లి చంద్రం కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్



**రామాయంపేట ఫిబ్రవరి 25 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**రామయంపేట్ మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన కొంతలపల్లి చంద్రం మరణించడం జరిగింది. ఇది తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మృతుడి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సాయం చేశాడు. ఆర్థిక సాయం చేసినందుకు గట్టు ప్రశాంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆయనతోపాటు కొంతలపల్లి రాములు, షేర్పల్లి బూదయ్య, కొంతలపల్లి దయాకర్, బాబు, సంతోష్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## బిఎస్పీ ఎమ్మెల్సీ ప్రసన్న హరికృష్ణ కు మద్దతు ప్రకటించిన ఇండియన్ అమెరికన్ ఫోరమ్



**కరీంనగర్, ఫిబ్రవరి 25**
మెదక్-నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి పట్టభద్రుల ఎన్నికలకు ఇండియన్ అమెరికన్ ఫోరమ్ మద్దతు బిఎస్పీ ఎమ్మెల్సీ ప్రసన్న హరికృష్ కి మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ జమీల్ మాట్లా దూతూ ప్రసన్న హరి కృష్ణ ఒక లౌకిక వాదిగా మరియు తెలంగాణ యువత ఎదురుకొంటున్న నిరుద్యోగం, విద్యార్థులు ఎదురుకొంటున్న స్కాలర్షిప్ సమస్యలు మరియు సాధారణ సమస్యలు గురించి ఆయనకు అపారమైన జ్ఞానం ఉంది. అయన వ్యక్తితం పాత్ర గురించి గ్రౌండ్ రిపోర్ట్ తీసుకొన్న తరువాత, మా సభ్యులతో జూమ్ మీటింగ్ నిర్వహించి మరియు ఆయన సమాజంలో కొంత మార్పు తీసుకురాలగాలరనే స్పష్టమైన దృష్టి ఆయనకు ఉందని మేము నిర్ధారించు కొన్నాము కాబట్టి మెదక్-నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ నియోజకవర్గంలో రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా అందరం పట్టభద్రుల ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ నెంబర్ 3వద్ద ఉన్న ప్రసన్న హరికృష్ణ గారికి మీ ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి విజ్ఞప్తి చేస్తున్నాము అని ఒక ప్రకటనలో తెలిపారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

### ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ముస్తాబవుతున్న వేములవాడ రాజన్నఆలయం మహాశివ రాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ





**వేములవాడ**
దక్షిణకాశీ క్షేత్రం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు దర్శించుకుని, మహాశివరాత్రి జాతర సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆలయ అధికారులు పలు సూచనలు చేశారు. క్యూ లైన్లు, కోడె మొక్కు లైన్, ధర్మగుండం, ప్రధాన ద్వారం, ప్రసాదం తయారీ కేంద్రాన్ని, అంబేద్కర్ కూడలిని పరిశీలించారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చేఅవకాశం ఉన్న దృష్ట్యా క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అవాంచనీయ సంఘటనలుచోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని వివరించారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్, ఈఈ రాజేష్, సీఐ వీరప్రసాద్, తదితరులు ఉన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ పాయింట్స్ పార్కింగ్ ప్రదేశాలు సందర్శించిన జిల్లా ఎస్పీ.





**వేములవాడ**
మహాశివరాత్రి జాతరకు దేశం నలుమూలల నుండి తరలివచ్చే వేలాదిమంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ సంఖ్యలో వచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్స్, వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని ఆయా ప్రాంతల్లో విధుల్లో ఉన్న పోలీస్ అధికారుల ను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు.అనంతరం దేవాలయ పరిసర ప్రాంతాలను,దర్శన ప్రదేశాలు, ధర్మ గుం డం, శివర్చన జరుగు ప్రదేశం,క్యూ లైన్స్ ,గర్భ గుడి పరిసర ప్రాంతాలు పరిశీలించి ఆయా ప్రాం తాల్లో ఉన్న పోలీస్ అధికా రులకు ,సిబ్బ ంది కి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూ డాలని, పలు సూచనలు చేశారు. ఎ స్పీవెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ ఇన్స్పె క్టర్ వీం ప్రసాద్,ఎస్.ఐరాజు,అధికారులు,సిబ్బందిఉన్నారు

## తెలంగాణ జిఎస్ ఆనంద్. కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కరీంనగర్, ఫిబ్రవరి 25** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి జిల్లా అధ్యక్షులు కవంపల్లి సత్యనారాయణలు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేయడం జరిగింది టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు. కరీంనగర్ తెలంగాణ చౌక్ వ్యవస్థాపకులు. తెలంగాణ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు జిఎస్ ఆనంద్ తో పాటు నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మ బషీర్ . సిహెచ్ లక్ష్మీరాజం, కే కుమార్ ఏ మల్లేశం డాక్టర్ రహీం చేరారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్. కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆకార భాస్కర్ రెడ్డి, వైద్యుల అంజన ప్రసాద్, ఎండి తాజ్, నాత శ్రీనివాస్ వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఈ ఎన్నికలు రెఫరండం లాంటివే

**-ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన, ఓడిన నష్టం లేదనే సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యల అంతర్యాన్ని అర్థం చేసుకోవాలి..**

**-ప్రభుత్వానికి వచ్చే నష్టం లేదనే భావనలో ఉన్న రేవంత్ రెడ్డికి పట్టభద్రులు , టీచర్స్ తగిన గుణపాఠం చెప్పాలి.**

**-బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు.**



కరీంనగర్, ఫిబ్రవరి 25
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినా ఓడిన ప్రభుత్వానికి వచ్చే నష్టంమేమి లేదనే భావనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి పట్టభద్రులు, టీచర్స్ తగిన గుణపాఠం చెప్పాలని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ ముఖ్య నేతలు, పోలింగ్ బూత్ బాధ్యులతో రివ్యూ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ పట్టభద్రులు , టీచర్స్ అంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లెక్క లేనట్లు ఉందని, అందుకే నిన్నటి సభలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచిన ఓడిన ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదనే అహంకారంతో ఉన్నారన్నారు. పట్టభద్రులు, టీచర్స్ పట్ల గౌరవం లేదని, సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏ ఒక్కరూ విశ్వసించడం లేదన్నారు. , పట్టభద్రులు, టీచర్స్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపట్ల విముఖతతో ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు, టీచర్స్ తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పట్టభద్రులు, టీచర్స్ ఈ ఎన్నికల్లో బిజెపి వైపు ఉన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదన్నారు. ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలు భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేసెమెంట్ డ్రైవ్ లో

## 35 మంది విద్యార్థులు ఎంపిక.





కరీంనగర్/హుజురాబాద్, ఫిబ్రవరి25 మండలంలోని సింగాపురంలోని విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు.విప్రాసెస్ మల్టిపుల్ కెరియర్ సర్వీసెస్, యాక్సిస్ బ్యాంక్,హెచ్డిఎఫ్సి బ్యాంక్,ఫీన్సర్వ్,ఎస్ఎస్ ప్లస్, ఐటీ సొల్యూషన్స్,ఫిన్సర్వ్ కంపనీల ఎచ్ఆర్ మేనేజర్లు కందుకూరి సత్యనారాయణ, కొరిమి పీతాంబర్,వినయ్ తదితరులు రాత పరీక్ష ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ క్యాంపస్ ప్లేస్మెంట్స్ కు కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న 82 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఇందులో 35 మంది విద్యార్థులను ఉద్యోగాల నిమిత్తం కంపెనీలు ఎంపిక చేసుకున్నాయి. ఉద్యోగులకు ఎంపికైన విద్యార్థులను విఎస్ఆర్ డిగ్రీ కళాశాల సెక్రటరీ,మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్, ప్రిన్సిపాల్ వివిఎన్ హనుమకుమార్ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ...విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలని,డిగ్రీ విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, తద్వారా వారికి విస్తృతమైన ఉపాధి అవకాశాలు కార్పొరేట్ రంగంలో ఉన్నాయని వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు. విద్యార్థులు కార్పొరేట్ ఉద్యోగాలకు సంబంధించి నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. కేవలం కార్పొరేట్ రంగంలోనే కాకుండా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలైన గ్రూప్ వన్ గ్రూప్ టు వంటి నోటిఫికేషన్ లపై కూడా దృష్టి పెట్టాలని శిక్షణ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన శిక్షణను కళాశాల అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విఎస్ఆర్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శనిగరపు రజిత,ప్లేస్మెంట్స్ ఆఫీసర్ తాళ్ళపల్లి అజయ్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ పాతిరెడ్డి హరీష్,భాస్కర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో ఘనంగా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహా శివరాత్రి

## జాతర నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.

### మెదక్ జిల్లా పాపన్నపేట మండలం





ఫిబ్రవరి25 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి మహాశివరాత్రి ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తిగత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలవకుండా విస్తృత ఏర్పాట్లుఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి సందర్భంగా జాతర ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి , డీఎస్పీప్రసన్న కుమార్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఏడుపాయల హరిత హోటల్ నందు రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు.ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లిఏడు పాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు. జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు2అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం ఒక హాస్పిటల్ తో పాటు 10వైద్య శిబిరాలు, 4 అంబులెన్స్ లు, 251మంది వైద్య సిబ్బందివివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ 400 బస్సులు, టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులుఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు, 144 త్రాగునీటి నల్లాల యూనిట్లు, 476 శౌచాలయాలు,12 జల్లు స్నానాలు, 27 ట్యాంకర్లు సిద్ధంచెత్త సేకరణ కోసం 598 మంది పారిశుధ్య కార్మికులు 8 ట్రాక్టర్లు, 5 ఆటోలు సిద్ధం చేశారుపోలీసు బందోబస్తు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ముగ్గురు డీఎస్పీలు, 20మంది సీఐలు, 61మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు, 96మందిహెడ్ కానిస్టేబుళ్ళు, 301మంది కానిస్టేబుళ్లు, 91మంది మహిళా కానిస్టేబుళ్లు, 252మంది హోంగార్డులు, 14మంది మహిళా హోంగార్డులు మొత్తం 883మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.

# గీతంలో 'పట్టణ స్థిరత్వానికి మూలస్థంభాలు'పై అధ్యాపక శిక్షణ

**- ఆర్కిటెక్చర్ కౌన్సిల్ (సీవోఏ) సౌజన్యంతో నిర్వహణ**

**- అర్హులకు ధ్రువీకరణ పత్రాలు**

పటాన్ చెరు
కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీవోఏ) సహకారంతో హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ), 'పట్టణ స్థిరత్వానికి మూలస్థంభాలు'పై అధ్యాపక శిక్షణా కార్యక్రమాన్ని (టీటీపీ) మార్చి 17 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనుంది. ఇది నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో స్థిరమైన పట్టణ అభివృద్ధి యొక్క కీలకమైన అవసరాన్ని పరిష్కరిస్తుందని విశ్వసిస్తున్నారు. పూణేలోని సీవోఏ-టీఆర్సీ డైరెక్టర్ ప్రొఫెసర్ జయశ్రీ దేశ్ పాండే నేతృత్వంలో, గీతం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బీ.ఎన్.కీర్తి నాయుడు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు. పర్యావరణ, సామాజిక, ఆర్థిక స్థిరత్వం అనే మూడు కీలక స్తంభాలపై దృష్టి సారించడం ద్వారా సమకాలీన పట్టణ సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన జ్ఞానం, సాధనాలతో విద్యావేత్తలు, భాగస్వాములను సన్నద్ధం చేయడం దీని లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, నిర్వాహకులు, విధాన రూపకర్తలను ఒకచోట చేర్చడం ద్వారా, ఈ కార్యక్రమం భవిష్యత్ తరాలకు స్థితిస్థాపకమైన, స్థిరమైన నగరాలను సృష్టించడానికి అర్థవంతమైన చర్చలు, వినూత్న పరిష్కారాలను పెంపొందించడానికి ప్రయత్నిస్తోంది. సామాజిక, వారసత్వ, ఆర్థిక, పర్యావరణ రంగాలలో స్థిరత్వంపై విద్యా, పరిశ్రమ రంగాల నుంచి ప్రముఖ వక్తలు పాల్గొని శిక్షణ ఇవ్వనున్నారు. పట్టణ స్థిరత్వం కోసం ఉత్తమ పద్ధతులు, వ్యూహాలను అన్వేషించడానికి ఇది ఓ వేదికగా తోడ్పడనుంది. ఈ కార్యక్రమ సారాంశాన్ని పుస్తక రూపంలో ప్రచురించడంతో పాటు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలను ప్రదానం చేయనున్నారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు మార్చి 11వ తేదీలోగా గూగుల్ ఫారమ్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ ఫీజు, ఇతర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్తలు 9704 072 387, 9949 807 144లను సంప్రదించాలి,

# రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో రేపు పరమ పవిత్రమైన మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఈరోజు సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా హాజరై సాంప్రదాయ బద్ధంగా పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రేపు జరగబోయే మహాశివరాత్రి వేడుకల్లో శివ భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామివారిని దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..





# వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను సందర్శించిన నాబార్డ్ అధికారులు



వేములవాడ
వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కు భారతదేశంలో గొప్ప స్థానాన్ని సాధించుకుంది. ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, పాలకవర్గం ఆధ్వర్యంలో వేములవాడ సొసైటీ అంచెలంచలుగా ఎదుగుతూ అందరి మన్ననలు పొందుతుంది. రాజన్న సిరి సిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను నాభార్డు అధికారులు సందర్శించారు. నాబార్డు సంస్థ దేశంలో 30 సంఘాలను ఎంచుకోగా, అందులో వేములవాడ సొసైటీ ప్రత్యేక స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, పాలకవర్గం సభ్యులను మంగళవారం నా బార్డు అధికారులు వ్యాపార అభివృద్ధి, ప్రణాళిక కొరకు సూచనలు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ నాస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు, నాబార్డ్ అధికారులు రమేష్ బాబు, కామేశ్వరరావు, నిధితివారి,ఏజీఎం నాగరాజు,వైస్ చైర్మన్ లక్ష్మికాంత రావు,సురేందర్ రెడ్డి, సంజీవ రెడ్డి, రాజయ్య,చింద రమేష్,ప్యాక్స్ సీఈఓ లక్ష్మణ్,తదితరులు ఉన్నారు..

# ఉద్యమ నాయకుడు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం

## నిరంతరం పనిచేసే నాయకుడు అశోక్ కుమార్ ను గెలిపించండి.



తూప్రాన్, ఫిబ్రవరి25, మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి
టీఎస్ యుటిఎఫ్ బలపరిచిన టి పి టి ఎఫ్ అభ్యర్థి వై. అశోక్ కుమార్ ని గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ ఉమ్మడి సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు, టిపిటిఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ముత్యాల సార్ సమావేశంలో మాట్లాడుతూ అశోక్ కుమార్ సార్ 30 సంవత్సరాల పైగా ఉద్యమ నాయకుడిగా, టిపిటిఎఫ్ మండల స్థాయి నుంచి టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారని నీతి , నిజాయితీ, నిబద్ధత గల వ్యక్తి అని, నిరంతరం విద్యారంగ సమస్యలు మరియు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని, సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న అశోక్ కుమార్ సార్ ని శాసనమండలికి పంపడం ద్వారా శాసనమండలిలో ఉపాధ్యాయుల గొంతుకగా ఉంటారని తెలియజేశారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ అశోక్ కుమార్ సార్ ఉపాధ్యాయుల పక్షపాతి అని ఎటువంటి వ్యాపారాలు లేని వ్యక్తి అని, విద్యా రంగం కోసం మాత్రమే పనిచేశారని, అశోక్ కుమార్ సార్ ని గెలిపించుకోవడం చారిత్రక అవసరమని తెలియజేశారు.... ఈ సమావేశంలో బాధ్యులు బి. రాజేంద్రప్రసాద్ , సాయిబాబా , రమేష్, కిష్టయ్య , శ్రీనివాస్, చిరంజీవి రావు , వెంకటేష్ , మల్లేష్, మనీష్ , భాష్య, వేణుగోపాల్ , మోహన్ రావు , ప్రవీణ్, కామేష్ లు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ ఆవిష్కరణ



వేములవాడ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలోని ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 24 నుండి 28 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబం, దేశ అభివృద్ధికి మహిళా సాధికారత ఎంతో అవసరమని, ప్రతీ ఒక్కరూ పొదుపు చేయడం అలవర్చుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ టీ.ఎస్.మల్లికార్జున రావు, జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి పి.బి.శ్రీనివాస చారి, జిల్లా పౌరసంబంధాల అధికారి వి.శ్రీధర్ పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే

## రాజన్న స్వామికి పట్టు వస్త్రాలు సమర్పణ



వేములవాడ
తిరుమల తిరుపతి దేవస్థానం డిప్యూటీ ఈఓ లోకనాథంమహాశివరాత్రి పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రం లు లోదక్షణ కాశీగా వీరాజల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించారు.ఆలయ అర్చకులు స్వస్థితో స్వాగతం పలుకగా...ఈవో వినోద్ గారు స్వాగతం పలికారు.శ్రీరాజరాజేశ్వరస్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు జరిపించారు.అర్చక స్వాములు వారిని ఆశీర్వదించారు.

# స్వామివారికి పట్టు వస్త్రాలు

## సమర్పించిన శృంగేరి పీఠం వారు



వేములవాడ శృంగేరి శారదా పీఠం తరుపున రాధాకృష్ణ శర్మ స్వామివారికి పట్టు వస్త్రాలతో పాటు రుద్రాక్ష మాలను సమర్పించారు.ఆలయ అర్చక స్వాములు,ఈవో వినోద్ గారు స్వస్తితో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..